RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి197 పేజీలు 04 శనివారం03జనవరి2026

## అసెంబ్లీని బూతులమయం చేశారు

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీని బూతులమయం చేశారని హరీష్ రావు ఆరోపించారు. 'అసెంబ్లీని గాంధీ భవన్ లాగా, సీఎల్పీ మీటింగ్ లాగా మార్చేశారు. మూసీ కంపు కంటే సీఎం నోటి నుంచి వచ్చే మాటల కంపు ఎక్కువగా ఉంది' అని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా స్ట్రీట్ రౌడీలా మాట్లాడుతున్నారని, తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఆయనొక ద్రోహి అని మండిపడ్డారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రధాని మోడీని విమర్శించినప్పుడు లేని తప్పు, తాను సీఎం గురించి మాట్లాడితే ఎందుకు వస్తుందని ఆయన ప్రశ్నించారు.కేసీఆర్ వంటి గౌరవప్రదమైన నాయకుడిని ఇష్టం వచ్చినట్లు దూషించడం రేవంత్ రెడ్డి అహంకారానికి పరాకాష్ట అని పేర్కొన్నారు



## కేసీఆర్ వదిలిన బాణం కవిత



మన సాక్షి గొంతుక డెస్క్ కేసీఆర్ వదిలిన బాణం కవిత అనిమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కవిత కన్ఫ్యూజన్ లో ఉండి జనాల్ని కన్ఫ్యూజ్ చేస్తోందన్నారు. కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే ఊరూరా తిరుగుతోందని, కవిత టీఆర్ఎస్లో ఉందా? బయట ఉందా ఏ పార్టీలో ఉంది స్పష్టం చేయాలని ప్రశ్నించారు.





## వాట్సాప్‌కు ఇంటర్ హాల్ టికెట్లు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ఇంటర్ బోర్డ్ కీలక ప్రకటన చేసింది. విద్యార్థుల హాల్ టికెట్లను తల్లి దండ్రుల వాట్సాప్ అకౌంట్లకు పంపించనున్నట్టు స్పష్టం చేసింది.దీనివల్ల హాల్ టికెట్లలో ఏమైనా తప్పులు పడితే త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని వెల్లడించింది. పరీక్షకు అప్లై చేసిన సమయంలో ఇచ్చిన వాట్సాప్ నంబర్‌కే హాల్ టికెట్ లింక్ పంపిస్తామని ఆ లింక్ ఓపెన్ చేసి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని పేర్కొంది. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ పదవతరగతి హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి హాల్ టికెట్ డౌన్ లోడ్ చేసుకోవచ్చని పేర్కొంది.



## ముఖ్యమంత్రివా? కీలుబొమ్మవా...?

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబుపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కొత్త చట్టాలతో పనికి పాతరేస్తుంటే అడ్డుకొనే బాధ్యత మీకు లేదా? మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రినా లేక మోడీ చేతిలో తోలుబొమ్మనా?" అని షర్మిల ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి పార్టీలను డిమాండ్ చేస్తున్నాం. నరేగా చట్టాన్ని తిరిగి పునరుద్ధరించేలా భేషరతుగా మద్దతు పలకండి.. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీసిన జీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ షర్మిల డిమాండ్ చేశారు



## నిజాం చేసిన అభివృద్ధిని నాశనం చేశారు

మన సాక్షి గొంతుక డెస్క్ మూసీ నదీ ప్రక్షాళనపై సభలో చర్చ జరిగింది. ఈ సందరరేగా సభాధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.సంవత్సరానికి 365 రోజులు మూసీ నదిలో నీరు ప్రవహించాల్సిందేనని తేల్చి చెప్పారు. అందుకే, ప్రపంచ స్థాయిలో కన్సల్టెన్సీ నిపుణులతో చర్చించి, మూసీ వంటి ప్రాజెక్టులను పరిశీలించి గ్లోబల్ టెండర్లను ఆహ్వానించామని అన్నారు.గత పాలకులకు నిజాం మీద కోపం ఉంటే అభ్యంతరం లేదని, కానీ, వాళ్లు చేసిన అభివృద్ధిని కాలగరరేలో కలిపేశారని అన్నారు. నిజాం కట్టిన చారిత్రక కట్టడాలను, అభివృద్ధిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల కిందటే నిజాం నదీ పరివాహక ప్రాంతాన్ని వ్యాపార కేంద్రాలుగా తీర్చిదిద్దారని, హైదరాబాద్ రాష్ట్రాన్ని డెవలప్ చేశారని గుర్తు చేశారు.

## గ్రామ పంచాయతీల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మన సాక్షి గొంతుక డెస్క్ కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. దీనికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం, నిధులను దశలవారీగా నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాల్లోకే జమ చేసేందుకు అంగీకరించింది. ఈ నెలాఖరు నాటికి మొదటి విడత నిధులు అందే అవకాశం ఉందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో సొంత నిధులతో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులు తమ పెండింగ్ బిల్లుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం మారడం, పదవీకాలం ముగియడంతో పాత బిల్లులు నిలిచిపోయాయి. కేంద్ర నిధులు నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి రానున్న నేపథ్యంలో.. కొత్త పాలకవర్గాలు తమ పాత బకాయిలను చెల్లిస్తాయని వారు ఆశిస్తున్నారు



# సైబర్ మోసాలకు విద్యావంతులేఎక్కువగా బలవుతున్నారు జిల్లాఎస్పి





**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 2** జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ వారియర్స్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో ఎక్కువ మంది విద్యావంతులే ఉండటం బాధాకరమని, అవగాహన లోపం, అత్యాశ, తొందరపాటు నిర?యాలే ఇందుకు ప్రధాన కారణాలని ఈ సందర్భంగా తెలిపారు. కావున విద్యావంతులు, యువత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం కలిగిన వెంటనే పోలీస్ లను సంప్రదించాలని జిల్లా పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమంలో సిబ్బందికి కింది అంశాలపై అవగాహన కల్పించారు:వాట్సాప్ ఫైల్ మోసాలు, పెట్టుబడి మోసాలు, అనధికారిక లోన్ యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, అలాగే సోషల్ మీడియా సంబంధిత వివిధ రకాల మోసాలు.ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు, బెట్టింగ్‌కు అలవాటు పడటం వల్ల ఆర్థిక, మానసికంగా కలిగే దుష్పరిణామాలు.వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా అప్లికేషన్‌లలోని గోప్యత, భద్రత సెట్టింగ్‌ల ప్రాముఖ్యతను, అవగాహన కార్యక్రమం అనంతరం సిబ్బంది మొబైల్ ఫోన్‌లను సైబర్ వారియర్స్ బృందం పరిశీలించగా, కొంత మంది మొబైల్ ఫోన్‌లలో %ూూఖ% ఫైల్‌లు గుర్తించబడినట్లు తెలిపారు. వాటిని వెంటనే తొలగించడం జరిగిందని, అలాగే సోషల్ మీడియా అప్లికేషన్‌లలోని గోప్యతను, భద్రత సెట్టింగ్‌లను తనిఖీ చేసి, వాటిని సురక్షితంగా వినియోగించే విధానంపై సిబ్బందికి వివరించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యంగా అనధికారిక లోన్ యాప్స్ ద్వారా తక్కువ సమయంలో రుణం ఇస్తామని ఆకర్షించి అధిక వడ్డీలు వసూలు చేయడం, మొబైల్‌లోని కాంటాక్ట్స్, ఫోటోలు, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం, రుణం చెల్లించలేని పరిస్థితుల్లో బెదిరింపులు, అశ్లీల సందేశాలు పంపడం, పరువు నష్టం కలిగించడం వంటి ఘటనలు జరుగుతున్నాయని వివరించారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, తెలియని యాప్స్ డౌన్‌లోడ్ చేయరాదని, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఇతరులకు తెలియజేయకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా %ుఘఘ.ఎఎవతీఎతీఅఎవ.న్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# బీసీ సబ్ ప్లాన్ నిధుల ఖర్చులకు సంబంధించి శ్వేత పత్రం విడుదల చేయాలి



**బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయడు డిమాండ్.** మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 2 హైదరాబాద్ బీసీ సబ్ ప్లాన్ కు నిధుల కేటాయింపులు కాగితాలకే పరిమితఅయ్యాయని, కేటాయింపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తున్నదని ఎన్ని నిధులు కేటాయించారు ఎంత ఖర్చు చేశారో తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని బీసీ భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీలను అడుగడుగునా మోసం చేస్తూనే వస్తున్నారని కామరెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన ఏఒక్క హామీని అమలు చేయలేకపోయారని ప్రతి మండల కేంద్రంలో 50 దుకాణాలతో కూడిన షాపింగ్ మాల్స్ నిర్మించి ఇస్తామని ప్రకటించారని స్థానిక సంస్థల్లో ప్రభుత్వం తరపున చట్టబద్ధంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామన్నారని ఆ తర్వాత తమ పార్టీ నుంచి 42 శాతం రిజర్వేషన్ బీసీలకు కేటాయిస్తామని ప్రకటించారని కానీ ఏ జిల్లాలో కూడా బీసీలకు కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్లు కేటాయిచ్చిందో చూపెట్టాలని బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని ఐదు సంవత్సరాలలో లక్ష కోట్లు బీసీల కోసం ఖర్చుచేస్తామని ఆనాటి పిసిసి అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని కానీ రెండు సంవత్సరాలు దాటిపోయినాయి కనీసం ఒక 20 వేల కోట్లు కూడా కేటాయించలేదని అందులో సగం కూడా ఖర్చు చేయలేదని ఇది బీసీలను మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. అలాగే బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ కోట్లాది రూపాయలు కళాశాలలకు ప్రభుత్వం బకాయి ఉన్నదని ఒక దశలో కాలేజీలు కూడా బందు చేశారని అయినప్పటికీ కూడా విద్యాశాఖ మంత్రిగా కూడా కొనసాగుతున్న ముఖ్యమంత్రి.....బిసి విద్యార్థుల పట్ల కక్ష సాధింపుధోరణి అవలంబిస్తున్నారని, తక్షణమే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని విదేశాలలో విద్యాభ్యాసం చేసే విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు.ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా గౌరవాధ్యక్షులు చిలకరాజు శ్రీను, బీసీ సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సాయి, అండి కార్ కృష? దళిత హక్కుల పోరాట సమితి నాయకులు చల్లమల్ల నవీన్ ఇన్సాఫ్ మండల కార్యదర్శి ఎస్ కె గౌస్ తదితరులు పాల్గొన్నారు.



## హై స్కూల్ కి సొంత నిధులతో.. ఫిల్టర్ బహుమతిగా

# అందజేసిన కుండే కుమార్

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో హైస్కూల్లో ఉన్న నీటి సమస్యను తెలుసుకున్న కుండే కుమార్.. రాజకీయాలకు అతీతంగా ఫిల్టర్ ని విద్యార్థులు పరిశుద్ధమైన నీరు తాగాలని బహుమతిగా ఇస్తున్నట్టుగా తెలియజేస్తూ.. గతంలో కూడా చాలా సేవా కార్యక్రమాలు స్కూల్ కి చేయడం జరిగింది.. అంతేకాకుండా గ్రామంలో బస్ స్టాప్ లేక పెద్దవాళ్లకు కూర్చోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు అతి త్వరలో చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర అతి తొందరలోనే బస్ స్టాప్ ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు గ్రామ ప్రజల మధ్యలో ఉండి గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజా సేవకుడిగా ఎవరికి ఎలాంటి అవసరం వచ్చినా నేను ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేశాడు ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు యువకులు పాల్గొనడం జరిగింది గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేయడం జరిగింది

## అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ( ఎఫ్ఎస్ఓ)

# శ్రీనివాస్ బీట్ అధికారి భరత్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 2** అటవీ సంరక్షణపై శంషా రెడ్డి పల్లి తండాలో అవగాహన సదస్సుశంషా రెడ్డి పల్లి తండా: అటవీ సంపదను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, అడవులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం శంషా రెడ్డి పల్లి తండాలో అటవీ చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అంశాలు:అడవికి నిప్పు పెట్టడం నేరం: అటవీ ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా మంటలు పెట్టడం వల్ల వన్యప్రాణులకు, పర్యావరణానికి జరిగే నష్టాన్ని వివరించారు.వేటపై నిషేధం: అటవీ జంతువులను వేటాడటం చట్టరీత్యా నేరమని, అటువంటి పనులకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.ఆక్రమణల నివారణ: అటవీ భూములను ఆక్రమించడం శిక్షార్హమని, అటవీ రక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గణేష్, ఫారెస్ట్ సెక్షన్ అధికారి శ్రీనివాస్, బీట్ అధికారి భరత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. అటవీ రక్షణలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు




## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు

# పంపిణీ చేసిన వైద్య ప్రణీత్

**మన సాక్షి గొంతుక న్యూస్** హైదరాబాద్ వాస్తవ్యులు అయినటువంటి వైద్య ప్రణీత్ వారి కుమార్తె ప్రనిక తో కలిసి నూతన సంవత్సరం సందర్భంగా మంచిర్యాల జిల్లా రామకృషా?పూర్ లో వెంకటేశ్వర ఆలయం దగ్గర ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుక్స్ మరియు పెన్సిల్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులందరూ కూడా పేద విద్యార్థులు కాబట్టి వారికి ఏదైనా మంచి చేయాలని కోరికతో బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని పిల్లలందరూ కూడా మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలలో రాణించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ వనజ వైద్య ప్రణీత్ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



## కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డిని సన్మానించిన

# నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. మహేశ్వరం నియోజకవర్గం (ఐఎన్ టియుసి) కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ ఆధ్వర్యంలో.. నాగిరెడ్డిపల్లి గ్రామస్తుల తో కలిసి కందుకూరు ఆర్డీవో ఆఫీసర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ చాలువతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మిద్దె శశికాంత్ రెడ్డి నాగిరెడ్డిపల్లి గ్రామ ఉపాధ్యక్షులు కొండూరు గణేష్ యూత్ అధ్యక్షులు నడికుడా కార్తీక్ నాగరెడ్డిపల్లి రైతులు నడికుడా బిక్షపతి కాట్రావత్ చక్ర కేతవత్ మూల్యా తౌరియా రతన్ పాల్గొన్నారు

## నూతన సంవత్సర సందరరేగా, కుట్టుమిషన్ పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలియజేసిన, బోయ ప్రసాద్ :



**సత్తుపల్లి జనవరి 2 మన సాక్షి న్యూస్** :కుట్టు మిషన్ పంపిణి చేసిన పాస్టర్ బోయ ప్రసాద్.భరణిపాడు క్రీస్తుసంఘం చర్చిలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు.వేంసూరు మండలం లో భరణిపాడు గ్రామంలో క్రీస్తుసంఘం చర్చిలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి.నూతన సంవత్సరం కానుకగా సునీత అనే సోదరికి కుట్టు మిషన్ పంపిణి చేశారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ బోయ ప్రసాద్ మాట్లాడుతూ, అందరు సంతోషంగా ఉండాలి. ఈ సంవత్సరం దేవుడు అందరిని మంచి దీవెనలు ఇవ్వాలి గ్రామంలో రైతులు, వ్యాపారులు, ఉద్యోగాలు చేసేవారు పని చేసుకునే వారిని దేవుడు దీవిస్తాడు మీ అందరికి సకల సంతోసాలు కలుగును అని చెప్పి గ్రామంలో అందరి కోసం ప్రార్థన చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్ పంపిణి చేసి ఇంకా మరికొన్ని మిషన్ ద్వారా ఉపాధి మార్గాలు త్వరలో చూపుతానని చెప్పారు.ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మందపాటి చిన్న మాధవరెడ్డి పరగడుపు అప్పారావు పర్స హనుమంతు గంధం సామెలు వర ప్రసాద్ పరసా వెంకటేశ్వరావు సంఘ సభ్యులు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సంఘ సభ్యులు వచ్చిన వారికి విందు ఏర్పాటు చేశారు.



## రాష్ట్ర ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆంజనేయులు ఆనంద్

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన మంత్రి మండలి ఉపాధ్యక్షులు దెరంగుల ఆంజనేయులు, ఆనంద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీకు కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం పోలీసుల వివరాల ప్రకారం,మహేశ్వరం మండల పరిధిలోని బుచ్చిరెడ్డి పౌల్ట్రీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పోరండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా,మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.వివరాల్లోకి వెళ్తే,తవేరా వాహనం అదుపుతప్పి పల్టీ కొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ఘటనలో తౌటి శ్రీకాంత్,సందన్ గిరి అనే యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.మరో యువకుడు తీవ్ర గాయాలతో బయటపడగా, అతడిని వెంటనే పోలీసులు ఆస్పత్రికి తరలించారు.మృతి చెందిన యువకుల మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం వారి తల్లిదండ్రులకు అప్పగించారు.యువకుల అకాల మరణంతో పోరండ్ల,కోళ్లపడకల్ గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.పొద్దున్నే లేచి కష్టపడి పనిచేసే యువకులను ఇలా చూడాల్సి వస్తుందని ఊహించలేదు.వారి అకాల మరణం మమ్మల్ని తీవ్రంగా కలిచివేసింది అంటూ గ్రామ ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు.మృతి చెందిన యువకుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని,వారి కుటుంబాలకు దేవుడు మనోధైర్యం ఇవ్వాలని గ్రామస్తులు ప్రార్థించారు.

## మురళి నగర్ లో స్వఛ్ఛభారత్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని మురళి నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నేహా భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో స్వఛ్ఛభారత్ నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి నాయక్ మరియు వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ ఎస్టి సెల్ మాణిక్యం నాయక్ పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర గ్రామ సిబ్బంది తదితరులు



## చేగుంట మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ



**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 02**

చేగుంట మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ ఉపాధ్యక్షుడిగా రాపాకుల సత్య గౌడ్ ప్రధాన కార్యదర్శిగా చౌదరి శ్రీనివాస్ కోశాదారిగా కశ బోయిన సిద్ధిరాములు ఎన్నుకోవడం జరిగిందని వారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు స్రవంతి సతీష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నరని వెల్లడించారు అందరికీ శుభాకాంక్షలు తెలిపినారు

## పొంచి ఉన్న ప్రమాదం శిథిలావస్థకు చేరుకున్న ఫతేనగర్ ఫ్లై ఓవర్...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 2**

బాలానగర్ ఫతేనగర్ ప్రాంతానికి చెందిన ఫ్లై ఓవర్ శిథిలావస్థకు చేరుకున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. జీడిమెట్ల చింతల్ షాపూర్ నగర్ బాలనగర్ మీదుగా ఈ ఫ్లైఓవర్ నుండి అమీర్ పేట్ బేగంపేట్ ఎర్రగడ్డ ప్రాంతాలకు నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. పురాతన కాలంలో నిర్మించినటువంటి ఈ ఫ్లైఓవర్ శిథిలావస్థకు చేరుకొని గుంతలమయంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకు వస్తుందో తెలియని పరిస్థితులో కొనసాగుతుంది. ఆ గుంతల రోడ్ల వల్ల ఆ ప్రాంతాలలో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండడంతో ఫతేనగర్ ఫ్లై ఓవర్ నందు డ్యూటీ నిర్వహించే ట్రాఫిక్ కానిస్టేబుల్ మక్కల మల్లేష్ దాతల సహాయంతో గుంతలు ఎన్నిసార్లు ప్యాచులు చేసిన తాత్కాలిక్యమే తప్ప శాశ్వత పరిష్కారానికి నోచుకోలేక పోతుంది. అదే కాక ఇంకా బరువు పెరుగుతుండడంతో ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితిలో ఈ ఫ్లై ఓవర్ కొనసాగుతుంది. హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఎన్నో ఫ్లైఓవర్ లు నిర్మించిన ఎటువైపు మాత్రం ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదు. అనేక వార్తా పత్రికలలో న్యూస్ ఛానల్ లో కూడా ఈ ఫ్లై ఓవర్ గురించి అనేక రకాల వార్తల వచ్చినా కూడా స్పందన కరువైంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఒకసారి ఫ్లైఓవర్ నీ పరిశీలించి నూతన ఫ్లై ఓవర్ నిర్మించి ఈ ప్రాంత వాసులకు ఊరట కలిగించాలని స్థానికులు విన్నవించుకుంటున్నారు.



## ఆకుల మైలారం గ్రామంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల నరేష్ ఆధ్వర్యంలో.. ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అర్చన సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్, గ్రామ అధ్యక్షులు రావుల సత్యం, వార్డు సభ్యులు శేఖర్, గండు రజినీకాంత్, కొండోజు రాధిక జగన్, పోల్కం మంజుల రాణి కాళిదాస్ అర్చన శ్రీనివాస్ గండికోట రజనీకాంత్ పంచాయతీ సెక్రటరీ యాదగిరి మహిళా సంఘం అధ్యక్షురాలు కవిత వి ఏవో కవిత స్వరూప మరియు గ్రామ మహిళలు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## మల్యాల లో అంగన్వాడి సెంటర్లను సందర్శించిన సర్పంచ్ మరియు వార్డు సభ్యులు



**మన సాక్షి/మల్యాల ప్రతినిది, ఎన్, శ్రీనివాస్**మల్యాల అంబేద్కర్ నగర్ లో గల అంగన్వాడి సెంటర్ 11 ను గ్రామ సర్పంచ్ బొట్ల జయప్రసాద్ మరియు స్థానిక వార్డు సభ్యులు శనిగారపు తిరుపతి మరియు అధికారులు తో కలిసి శుక్రవారం సందర్శించడం జరిగింది. వారికి అంగన్వాడి అధికారులు సూపర్వైజర్, సిబ్బంది టీచర్ సంతోషి అశోక్, శాలువతో సన్మానం చేయటం జరిగింది. వారితో పాటు వార్డు సభ్యులు మరియు మల్యాల గణేష్, వెంకటరమణ, కావేరి, బైరి బీరయ్య, శైలజ,బొబ్బిలి వెంకటస్వామి, గుండేటి గంగారామ్, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





**జగిత్యాల జిల్లా జనవరి 02 మన సాక్షి గొంతుక న్యూస్** ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తిరుమలపురం గ్రామ అంబేద్కర్ సంఘ భవనంలో మాదిగ కుల ఎన్నికలు నిర్వహించారు సంఘం అధ్యక్షులుగా చిర్ర చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు, ఉపాధ్యక్షులు ఆరేల్లి చిన్న నర్సయ్యా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల ఆశయ్య కోశాధికారి బిరుదుల రాజయ్య కార్యదర్శి దొనకొండ రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందరరేగా అధ్యక్షులుగా ఎన్నికైన చిర్ర చంద్రయ్య మాట్లాడుతూ... నా పైన నమ్మకంతో అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి సంఘం పెద్దలకు,సంఘ సభ్యులకు,యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధి,హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జననేత జన్మదిన వేడుకలు...





**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండలకేంద్రంలో మాజీ ఏం ఎల్ ఏ, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డీ జన్మదిన వేడుకలు మండల ఇంచార్జి హరిబాబుగౌడ్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్ అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అయన మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని అన్ని విదాల అభివృద్ధి చేసిన జననేత,ప్రజా నాయకుడు అని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏకైక నాయకుడు కొమ్మూరీ ప్రతాపరెడ్డి అన్నారు. పేదవారికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ కార్యకర్తల నాయకుల ప్రజల ఆపదలో అండగా ఉంటూ ఆదుకున్న నాయకుడు కొమ్మూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు ఇజ్జగిరి రాములు,బల్ల రవి, నల్ల సిద్దినర్సమ్మ మల్లయ్య, అల్వాల నర్సింగరావు, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా యువ నాయకులు జిల్లా సందీప్, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నీడిగొండ శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చన్నపేట కోడూరి మహాత్మాచారి, పోచన్నపేట అక్కిరెడ్డి శ్రీధర్ చిన్నరామచర్ల నిమ్మ కరుణాకర్ రెడ్డి తమ్మడపల్లి శ్రీనివాస్ రెడ్డి,సానిక రాజు, బసిరెడ్డిపల్లి కనకయ్య, రామచంద్రపురం ఆంజనేయులు గౌడ్,నాయకులు నల్లగొని బాలకిషన్, పిన్నింటి నారాయణ రెడ్డీ, వెంకటరెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, పిన్నింటి కావ్య శ్రీ,సిద్దులగుట్ట చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, సూత్రపు రామకృష?, నాయకులు మైపాల్ రెడ్డీ, అల్వల రమేష్, గుర్రపు బాలరాజు,దిద్దిగా రమేష్, అరగొండ విజయ్,రమేష్ రెడ్డీ, హరికృష? నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దయాకర్ రెడ్డి..



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గం ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు చేర్యాల నర్సాయపల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లాల దయాకర్ రెడ్డి, ఎడ్ల మధుసూదన్ రెడ్డి ,బచ్చన్నపేట మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబు గౌడ్, యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్, జలంధర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాలతో సన్మానించారు. వారు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నెన్నో జరుపుకోవాలని దేవుడిని వేడుకున్నారు. వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టిన నాయకుడు ఈ ప్రాంత అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అని స్వగర్వంగా చెప్తున్నానని అన్నారు. ఎందుకంటే వారు ఈ ప్రాంతం కోసం డ్యాములు ఏర్పాటు చేయించి, పంట పొలాలను సస్యశ్యామలం చేశారని అన్నారు. వారు ఓడిన ప్రజలలో ఉంటూ ప్రజా సంక్షేమం కోరుకుంటున్నారని, వారి నాయకత్వంలో జనగాం ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని దిమా వ్యక్తం చేశారు

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత...



**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించిన సిద్దు యువకుని యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి, మేమున్నామని మనోధైర్యాన్ని నింపి, సర్పంచ్ కళ్యాణి పరుశురాములు ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మాజీ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు.ఉప సర్పంచ్ చింతల కరుణాకర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్,గోపాల్ నగర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులుఎద్దు రమేష్, బొమ్మనర్సింహులు,వద్దివెంకటయ్య,మార్కండేయ,సుభాష్,నాగరాజు,శివకుమార్,సత్యనారాయణ,భాస్కర్,జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# పలకలు పంపిణీ చేసిన జర్నలిస్ట్




**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట జర్నలిస్ట్ వనమైన వెంకటేష్ గౌడ్ మనవడు నిహాన్ గౌడ్ పుట్టినరోజు సందరరేగా అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పలకలు, బల్పాలు ,చాక్లెట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడంతో డబ్బు వృథా చేయడం కంటే ఈ విధంగా ఓ కార్యక్రమం చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా డబ్బును వృథా చేయకుండా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా

# కొమ్మూరి జన్మదిన వేడుకలు

## పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న





**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి తో కలిసి పాల్గొని గజమాలతో సత్కరించి, శాలువలతో సన్మానించి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేపించి ఘనంగా జరపగా అభిమానులు తరలివచ్చి జై కొమ్మూరి అంటూ జై నినాదాలు చేశారు. అనంతరం మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ జనగామ ప్రాంత అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి అని అన్నారు. వారి నాయకత్వంలో జనగామ ప్రాంతం గతంలో అభివృద్ధి చెందగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత అభివృద్ధి చెందిందని, రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి చెందే విధంగా వారు కృషి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. వారి లక్ష్యం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందడమే ఆ విషయాన్ని ఎప్పటికీ గుర్తు పెట్టుకుని ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజా నాయకుడికి మీడియా ద్వారా మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన సర్పంచ్



**మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్**మల్యాల మండలం ముత్యంపేట అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పంపిణీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి శుక్రవారం అంగన్వాడీ సెంటర్స్ తనిఖీ చేశారు. ఆయన పిల్లలకు అందిస్తున్న పోషకాహారం, హాజరు వివరాలు, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. అనంతరం పాలు, గుడ్లు, బాలామృతం తల్లులకు, గర్భిణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి, వార్డు సభ్యులు లావణ్య శ్రీనివాస్, పంజాల రమేష్ బాల శ్రీనివాస్, హరినాథ్, వేముల రవి, వంశీ, టీచర్లు తాళ్ల శోభారాణి,దారం గంగ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు కుక్కల వంశీ

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం,నాగిరెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా కుక్కల వంశీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .వైస్ ప్రెసిడెంట్ గా మంగోల్ అనిల్ దాసరం రాకేష్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అనిల్, మండల సెక్రటరీ కమలాకర్ గౌడ్, ఆంజనేయులు ,రాకేష్ ,ఉదయ్ తదితిరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా సంధ్య రామకృషా?రావు

కోరం మద్దతుతోనే అధ్యక్ష పదవి కోరమ్ నిరూపించుకున్న వారికే అధ్యక్ష పదవి బిసి నినాదానికి ప్రాధాన్యత ఉన్న కోరమ్ కు అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్న నాయకులు నూతన కోరం ఎంచుకొని అధ్యక్ష పదవి ఎవరైనా దక్కించుకోవచ్చు ఎవరికి వారే యమునా తీరే ఇదేనా సర్పంచుల తీరు అధికార పార్టీకి సర్పంచ్ లు మొగ్గు చూపుడం సహజమే అయోమయంలో ఇండిపెండెంట్ గా గెలిచిన సర్పంచ్ లు అధ్యక్ష పదవికి ఉన్న ఆసక్తి గ్రామ అభివృద్ధికి లేదు

మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 2 వెల్దుర్తి మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని సంధ్యా రామకృష?రావు తెలిపారు కోరం మద్దతుతోనే ఎవరికైనా అధ్యక్ష పదవి దక్కుతుందన్నారు అధ్యక్ష పదవి కోసం కోరం నిరూపించుకొని యెడల కార్యవర్గం నీరు కారుస్తుందన్నారు ఫోరం అధ్యక్ష పదవికి బీసీ నినాదకి ప్రాధాన్యత ఉన్న కోరంకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్న సర్పంచులు కోరంను నిరూపించుకున్న సర్పంచ్ కే అధ్యక్ష పదవి దక్కుతుంది తిరుపతిలో నాయకులు నూతనపురం ఎంచుకొని అధ్యక్ష పదవి ఎవరైనా దక్కించుకోవచ్చును పార్టీల నాయకుల సర్పంచుల తీరు ఎవరికి వారే యమునా తీరే ఇదేనా సర్పంచ్ల తీరు అన్నట్టుగా ఉన్నది అధికార పార్టీకి నూతన సర్పంచులు మొగ్గు చూపడం సహజమైన పరిణామమే ఫోరం అధ్యక్ష పదవి కోసం మద్దతు తెలిపి అయోమయంలో పడ్డ ఇండిపెండెంట్ గా గెలిచిన సర్పంచుల ధోరణి అధ్యక్ష పదవికి ఉన్న ఆసక్తి గ్రామ అభివృద్ధికి మీద ఆసక్తి లేదన్నారు సర్పంచుల ఫోరమ్ అధ్యక్ష పదవి కోసం పార్టీలు ప్రాధాన్యం కాదన్నారు సర్పంచ్ ల మద్దతు పొందిన తర్వాత కార్యవర్గం నిరూపించుకున్నాకే ఏ పార్టీ వారైనా అధికారికంగా బ్యానర్లు వెయ్యడం తప్పు కాదు అంటున్నా ఇరు వర్గాల నాయకుల అభిప్రాయం ప్రాతినిధ్య సంస్థ అధ్యక్ష పదవి కోసం సవాలుగా తీసుకుంటున్న బిఆర్ఎస్ కాంగ్రెస్ ల మధ్య వేడెక్కుతున్న రాజకీయాలు త్వరలో ఫోరం అధ్యక్ష పదవి తో ఎవరు అనేదానికి తెర పడనుంది




# ఇసుక దళారులకు ప్రభుత్వం చెక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి 2 ప్రజలకు సరసమైన ధరలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడానికి సాండ్ బజార్ ఏర్పాటుమెదక్ జిల్లా కేంద్రంలో సాండ్ బజార్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడం, సరసమైన ధరలకు ఇసుక అందించడం, మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సాండ్ బజార్ ప్రారంభించడం జరిగిందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో మెదక్ నియోజకవర్గానికి సంబంధించిన సాండ్ బజార్ ను మెదక్ మార్కెట్ కమిటీ మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారుమెదక్ సాండ్ బజార్ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరం అయ్యే ఇసుక సమస్య తీరినట్లేనన్నారు. టన్ను ఇసుక 12వందలు చెల్లించాలని, ఇసుక కావాల్సిన వారు 155242కి టోల్ ఫ్రీ నెంబర్ కి సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మాట్లాడుతూ అతి త్వరలో కమర్షియల్ ప్రైవేటు గవర్నమెంట్ పనులకు ఇసుక తీసుకోవచ్చు అన్నారు ఇసుక అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు, ఈరోజు ఇందిరమ్మండ్ల కోసం ఈ సాండ్ బజార్లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, తెలిపారు ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కోసం టన్ను దర 1200 రూపాయలు చొప్పున నాలుగు టన్నులు ట్రాక్టర్లకు ఇస్తామన్నారు ఇసుక అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేసేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు మెట్రిక్ టన్ను1600 రూపాయలతో ప్రభుత్వ పనుల కోసం వెబ్సైట్లో అందుబాటులోకి తెస్తామన్నారు లబ్ధిదారులు బ్లాకులో 2000 రూపాయలు కొంటున్న ఇసుక సాండ్ బజార్లో కేవలం1200 రూపాయలకు మెట్రిక్ టన్ను దొరుకుతుందన్నారు ప్రతి ఒక్కరూ టీజీ సాండ్ వెబ్సైట్లో బుక్ చేసుకోవాలన్నారు .లక్ష రూపాయలు చేసే ఇసుక కేవలం 50 వేల రూపాయలకే సాండ్ బజార్లో దొరుకుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ వివరించారు ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఏ.డి మైన్స్ సంజయ్ కుమార్, పిడి హౌసింగ్ మాణిక్యం తాసిల్దార్ లక్ష్మణ బాబు, మైనింగ్ ప్రాజెక్టు ఆఫీసర్ హరిబాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు



## నేడు సావిత్రిబాయి పూలే జయంతి

శుభాకాంక్షలుతెలియజేసిన టిఎస్ఎస్ఓరాష్ట్రకార్యవర్గ సభ్యులుచిక్కిశ్రీకాంత్





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 02: )రంగారెడ్డి జిల్లా... (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుచిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. రేపు మహిళా ఉపాధ్యాయురాలు దినోత్సవం సందర్భంగా సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిబా పూలే భార్య సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయురాలకు ఆదర్శంగా నిలిచినటువంటి ఏకైక వ్యక్తి సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధికి ఆమె చేసిన సేవలు గౌరవిస్తూ.. సావిత్రిబాయి అంటే దేశానికే ఆదర్శం అని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా దేశంలోనే పేరుగాంచిన ఏకైక వ్యక్తి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ తరపున జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది

## విద్యార్థి, నిరుద్యోగుల సమస్యల పరిష్కరానికి ప్రభుత్వం కృషి చెయ్యాలి...

ఎస్సి జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్, రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ మహర్...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ జనవరి 02.తొర్రూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎస్సి జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ మాట్లాడుతూ.. రాష్ట్రము లో నెల కొన్న విద్యారంగా నిరుద్యోగ సమస్యల పరిష్కారనికి ప్రభుత్వం కృషిచేయ్యాలని వారు అన్నారు. విద్యార్థులకు రావలసిన పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్ మెట్ విడుదల చెయ్యాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగా అవకాశాలు కల్పించాలని వారు అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్ రాక పేద మధ్య తరగతి విద్యార్థులు ప్రయివేట్ కళాశాల్లో పీజులు కట్టాలేక అనేక ఇబ్బదులకు గురవుతున్నారు.ప్రభుత్వం స్కాలర్షిప్ షిప్ ఇస్తాయని కళాశాల్లో చేరిన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షల మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సురేష్, ప్రవీణ్,శ్రీను ,నరేష్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



## శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి తో ఎమ్మెల్సీ కవిత భేటీ...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 2 హైదరాబాద్ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత భేటీ అయ్యారు. తన రాజీనామా ఆమోదం గురించి ఆమె చర్చించారు తన రాజీనామా కారణాలను హౌస్ లో చెప్పే అవకాశం ఇవ్వాలని ఆమె గుత్తా సుఖేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈనెల ఐదు ఆరు తేదీలలో ఏదో ఒక రోజు అవకాశం ఇస్తామని మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆ రోజే తన రాజీనామా కారణాలు ప్రజలకు తెలియజేస్తానని ఆమె అన్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ భారతీయ రాష్ట్ర సమితికి డెత్ వార్నింగ్ ఇచ్చారు కేసీఆర్ రాకపోతే బిఆర్ఎస్ పార్టీని ఆ భగవంతుడు కూడా కాపాడలేరని ఆమె అన్నారు. కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడాలని పార్టీలు ప్రజలు కోరుతున్న వేల తను అసెంబ్లీకి రాకపోవడంపై ఆమె ఈ విధంగా స్పందించారు గులాబీ బాస్ పై కాంగ్రెస్ ఆరోపణల పై మండిపడుతూనే కేసీఆర్ లేకపోతే పార్టీ కథ ముగిసినట్లే అని పరోక్షంగా ఆమె హెచ్చరించారు. తెలంగాణ నాయకుల్లో చిత్తశుద్ధి లోపించిందని ఆమె అన్నారు ఆంధ్రాలో చంద్రబాబు ఉన్న జగన్ ఉన్న వాళ్ళ ప్రాంత ప్రయోజనాల కోసం రాజకీయాలు పక్కన పెట్టి మన నీళ్లు దోచుకుంటున్నారని దాదాపు రెండేళ్లపాటు మేడిగడ్డను ఎండబెట్టిన ముఖ్యమంత్రి కి వేలాది మంది రైతులకు కడుపుకోత తగులుతుందని ప్రాజెక్టును ఆపి ప్రతిపక్షాలను నిందించే రాజకీయాల వద్దు ఇకనైనా పాలమూరు రంగారెడ్డి సోర్స్ మార్చాలని కవిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె హరీష్ రావు పై కూడా విరుచుకుపడ్డారు డబుల్ షూటర్ ముఖ్యమంత్రి చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఆమె వ్యంగ్యంగా మాట్లాడారు.



# మోడీ విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

## లేబర్ కోడ్స్,వి బి జి రాంజీ,విద్యుత్ సవరణ చట్టాలు రద్దయ్యే వరకు పోరాటాలు ఆగవు.

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య





మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై విశాల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం రైతాంగం సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ లు పిలుపునిచ్చారు. హాలియాలోని సుందరయ్య భవన్ లో నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం కత్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతు తో 2005 లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో పేదలు పొట్టలు కొట్టే విధంగా విబిజి రాంజీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్య అన్నారు.మోడీ సర్కార్ కనీస మద్దతు ధరల చట్టం చేయకపోగా విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజల పై భారం పడేవిధంగా కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సహజ వనరులను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి విదానంగా మారిందని.ఈ విధానాల పైన పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రైతు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 8 నుండి 13 వరకు జీపు జాతల ద్వార గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన నల్లగొండలో నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె బషీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జటావత్ రవి నాయక్, దుబ్బ రామచంద్రయ్య, ద్రైద శ్రీను, కందుకూరి కోటేష్, కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, వేములకొండ పుల్లయ్య, వనమాల కామేష్, కారంపూడి ధనమ్మ, రేవెల్లి వెంకటేశ్వర్లు,పల్లపు ఇద్దయ్య, కోరే రమేష్, జగదీష్,%ంఎ% చాంద్ పాషా, లచ్చిరెడ్డి, దుబ్బ కొండలు, శ్రీనివాస్, పొదిల వెంకన్న, రమావత్ దేశీయ నాయక్, శ్రీరామ నాయక్, వెంకటేశ్వర్లు సర్వయ్య, చిట్టి, గోవిందరావు, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ తెలుగు మహాసభలకు తరలి వెళ్లిన

# మానుకోట జిల్లా కవులు...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ జనవరి 2.ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అమరావతిలో భారత్ సేవ్ టెంపుల్స్ చైర్మన్ మూడు ప్రపంచ గిన్నిస్ రికార్డులు పొందిన మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ నేత ృత్వంలో ఈనెల మూడు నాలుగు ఐదు తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వైభవంగా నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహా సభలకు జిల్లా నుండి 20 మంది కవులు రచయితలు తరలి వెళ్లారు మానుకోట జిల్లా రచయితల వేదిక తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు కవి రచయిత గుర్రపు సత్యనారాయణ సమన్వయంలో కోటగిరి వెంకట నర్సయ్య, కస్తూరి పులేందర్, నాళ్లం శ్రీనివాస్, బొమ్మిడి వినోద్ రెడ్డి, బొడ్డుపల్లి వీరస్వామి, రేణిగుంట్ల లక్ష్మీ కాంతారావు, బాణాల వీరయ్య తొట్ల వెంకటలక్ష్మి, రేణిగుంట్ల శ్రీదేవి, ద్రైద ఉషారాణి, కొంగ మమతా దేవి తదితరులు గుంటూరుకు గోల్కొండ ట్రైన్ లో బయలుదేరారు. ఈ సందర్భంగా గుర్రపు సత్యనారాయణ మాట్లాడుతూ ఆరు వేదికలలో అనేక సాహిత్య సంస్కృతిక కళా ప్రదర్శనలు పుస్తక, కార్టూన్ల ఆధ్యాత్మిక ప్రదర్శనలతో పాటు రాజకీయ సినీ ప్రముఖులు, దేశ విదేశాల నుండి వేలాది ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. తెలుగు భాషా పరిరక్షణకు ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ చేపట్టిన ఈ తెలుగు మహాసభలు తెలుగు భాష గొప్పతనాన్ని, తెలుగు వారి సంస్క ృతి సాంప్రదాయాలకు ప్రపంచ దేశాలలోపెద్దపీట వేస్తాయని, బహుళ ప్రాచుర్యం పొందుతాయని అన్నారు.

# వీధి కుక్కల్లో వ్యాపిస్తున్న వైరస్ చర్మ వ్యాధిపై తక్షణ చర్యల చెప్పటాలి.





జగిత్యాల జిల్లా జనవరి 02 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్) గొల్లపెల్లి మండలం అబ్బాపూర్ గ్రామనికి చెందిన చెవుల రవీందర్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ చాలా వీధి కుక్కలు వైరస్ చర్మ సంబంధిత వ్యాధుల గజ్జి స్కేబీస్ బారినపడి ప్రజలకు తీవ్రంగా ఇబ్బంది గురి చేస్తున్నాయి అనేక చోట్ల కుక్కల శరీరంపై గజ్జి లక్షణాలు, వెంట్రుకలు రాలడం, చర్మంపై పుండ్లు కనిపిస్తున్నాయి.ఈ వ్యాధి ప్రభావం కేవలం కుక్కలకే కాకుండా,ఇతర జంతువులకు కూడా సోకే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది అన్నారు.ఆరోగ్యాన్ని కాపాడటం మన సామాజిక బాధ్యతకావున ప్రభుత్వం స్థానిక పాలకులు చర్యలు తీసుకోవాలని కోరుతూ.ప్రతి గ్రామం పట్టణంలో వెటర్నరీ లేదా జంతు సంక్షేమ శాఖ ద్వారా నైనా వీధి కుక్కలకు ఉచిత వ్యాక్సిన్ అవసరమైన ఇంజెక్షన్లు అందించే కార్యక్రమం నిర్వహించచలనివ్యాధి సోకిన కుక్కలకు చర్మ వ్యాధి చికిత్స గజ్జి నివారణ మందులు ఇంజెక్షన్లు ఇవ్వాలి.అవసరమైతే ప్రత్యేకంగా అనిమల్ మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలి.వ్యాధి వ్యాప్తి నివారణపై గ్రామ పట్టణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.వీధి కుక్కల ఆరోగ్య సంరక్షణ కోసం దీరికాలిక పరిష్కార ప్రణాళిక రూపొందించాలి. ప్రభుత్వ ని కోరారు.

## జననేత కు నూతన సంవత్సర

### శుభాకాంక్షలు తెలిపిన మబ్బు పరశురామ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:దళితరత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురామ్ సామాజిక ఉద్యమాల పితామహుడు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు,పద్మశ్రీ మంద క ృష? మాదిగ ను తన నివాసంలో దళితరత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురామ్ కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.



## పిల్లల ఎదుగుదలకు తల్లిదండ్రులు మంచి ఆహారం అందించాలి.

### పర్స రమేష్ శకల్ల గ్రామ సర్పంచ్....

జగిత్యాల జిల్లా జనవరి 02 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా బుగ్గారం మండల శకల్ల గ్రామం లో అంగన్వాడి కేంద్రంలో శు క్రవారం సామాజిక, శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పర్స రమేష్ పాల్గొని మాట్లాడుతూ..0 నుండి 6 సంవత్సరాల పిల్లల బరువు తీసి నార్మల్,లోప పోషణ,తీవ్ర లోపాపోషణ వలన పిల్లల ఎదుగుదలకు కొరకు మంచి పోస్ట్ కి ఆహారం పెట్టాలి పిల్లలు ఆరోగ్య ఉండుట కొరకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు తెలియజేశారు.3 నుండి 5 సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ ఉప సర్పంచ్ నార్ల బుచ్చయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ రజిత,అంగన్వాడీ కేంద్ర వార్డ్ సభ్యురాలు నంది అంజలి పల్లె దవాఖానను నిర్వహించే ఎం ఎల్ హెచ్ పి సహన్య ఏఎన్ఎం రజిని ఆశా వర్కర్లు స్వప్న ,పుష్పలత అంగన్వాడీ టీచర్లు, పర్స తబిత,జక్క శ్రీదేవి, గ్రామ ప్రజలు , తల్లులు,గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు



## వర్ధిల్లు వెయ్యేళ్లు... జీవించు నూరేళ్లు

### ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజున...

పాలకుర్తి మండలం కన్నాల గ్రామం మన సాక్షి గొంతుక ,గ్రామం కన్నాలలో పుణ్య కార్యం.. పలు కుటుంబాలకు బియ్య పంపిణీ చేసిన దేవి లక్ష్మీనర్సయ్యపాలకుర్తి. కనిపించని నాలుగో సింహస్వప్నం... డైనమిక్ పోలీస్ అధికారి ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి పుట్టిన రోజున పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో పలు నిరుపేద కుటుంబాలకు ఆపన్నహస్తం అందించారు. సామాజిక సేవా కార్యకర్త, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత దేవి లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పేదలకు బియ్యం పంపిణీ చేశారు. కన్నాల మొదటి వార్డు సభ్యురాలు కాసర్ల రాజేశ్వరి చేయూత అందించారు.దేవి లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి జనగణమనతో జమ్మికుంట కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పాడని గుర్తు చేశారు. న్యాయం కోసం పోలీసెస్టేషన్ కు వచ్చే ఎంతోమంది బాధితులకు కొండంత ధైర్యంగా నిలిచారన్నారు. ఆయన ఎక్కడ విధులు నిర్వర్తించినా ఎక్కడ రాజీ పడకుండా అక్కడ ప్రజలు ప్రశాంతమైన జీవన విధానం ఉండేదన్నారు. ఆయన పుట్టిన రోజున ఇంతమంది పేదలకు బియ్యం అందించి వారి ఆకలి తీర్చడం గర్వంగా ఉందన్నారు. పటిష్టమైన పోలీస్ వ్యవస్థకు ఆయన ఒక అంబాసిడర్ అని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## కొమ్మూరి ప్రతాపరెడ్డిని కలిసిన

# కొయ్యడి శ్రీనివాస్....



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యడి శ్రీనివాస్ జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు చేర్యాల నర్సాయపల్లి గ్రామంలో జరగగా వేడుకలలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .వారికి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. వారి నాయకత్వంలో జనగామ నియోజకవర్గం ఎంత అభివ ృద్ధి చెందిందని వారి నాయకత్వంలో పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా క ృషి చేస్తామని తెలియజేశారు. పోచన్నపేట గ్రామం నుండి కార్యకర్తలు నాయకులు జన్మదిన వేడుకలో పాల్గొని జై కొమ్మూరి జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దాత్రపు నరేష్ ,కోక్కలకొండ బాబు,సద్ది నరసింహారెడ్డి, కంసాని తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షా ప్రశిక్షణ్ కార్యక్రమం

### ప్రారంభించిన కరాటే మాస్టర్ శ్రీనువాస్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 2 హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు బాలికల కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ సరళ సమక్షంలో రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షా ప్రశిక్షణ్ కార్యక్రమం ప్రారంభించిన కొండ మల్లేపల్లి ఎం ఈ ఓ నాగేశ్వర్ మరియు ఎస్ ఐ అజ్మీరా రమేష్ అనంతరం ఎం ఈ ఓ మాట్లాడుతూ నేటి సమాజంలో చదువు తో పాటు ఆత్మ రక్షణ ఎంతో ముఖ్యమని ఈ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహిస్తుందని తెలిపారు. ఎస్ ఐ మాట్లాడుతూ బాలికలకు ఆత్మ రక్షణ వల్ల ఆత్మవిశ్వాసం, ధైర్యంగా ఉండటం, ప్రమాదకర పరిస్థితుల్లో భయపడకుండా నిలబడటం బాలికలకు, మహిళలకు ఉపయోగపడుతుందని గత సంవత్సరం కరాటే మాస్టర్ శ్రీను సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం ఎస్ పి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అలాంటి మాస్టర్ మీకు దొరకడం, తనే నేర్పే విధానం ఎంతో సునయసంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే కోచ్ శ్రీనివాస్, స్కూల్ టీచర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనలో కమ్యూనిస్టులే కీలక



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక**

**జనవరి 10న పెద్దపల్లి లో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి...,**

సిపిఐ మాజీ ఎమ్మెల్యే మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి...ప్రపంచంలో హక్కుల సాధనలో కమ్యూనిస్టులే కీలక పాత్ర పోషించాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గం కౌన్సిల్ సమావేశం స్థానిక పెద్దపల్లి లోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏబి వర్ధన్ వర్ధంతి సందరరేగా ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందరరేగా దేశవ్యాప్తంగా ముగింపు బహిరంగ సభ జనవరి 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జనవరి 10న భారీ సభ ఏర్పాటు చేస్తున్నట్లు దానిని జిల్లాలోని పార్టీ ప్రజా సంఘాలు ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.దేశంలో జరిగే అనేక పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందని నాటి స్వతంత్ర పోరాటం నుండి నేటి వరకు ప్రతి పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర ప్రధానంగా ఉందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మూడోసారి గెలిచిన బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిరాంజీ అనే పేరుతో చట్టం చేసి గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చే పరిస్థితి ఉంటే నేడు దాన్ని 60 శాతానికి కుదించి మిగతా 40 శాతం రాష్ట్రమే భరించుకునే విధంగా చట్టాన్ని చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. ఏ దేశంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలు ఉంటే నాలుగు కోట్లుగా విభజించి దుర్మార్గపు పాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఆపరేషన్ కగారి పేరిట దుర్మార్గంగా నక్సల్స్ ను ఎన్కౌంటర్ చేస్తూ ఆదివాసీలను సైతం అతి క్రూరంగా చంపుతూ ఫలానా డేట్ వరకు దేశంలో ఒక్క మావోయిస్టు కూడా లేకుండా చేస్తామని అనంతరం అర్బన్ నక్సల్స్ అంతం కూడా చేస్తామని బహిరంగంగా ప్రకటించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లు అంటూ దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ఎల్ఐసి లాంటి సంస్థల నిధులను కార్పొరేట్లకు దారతత్వం చేసి దుర్మార్గపు పాలన చేస్తున్నారని, కమ్యూనిస్టు పార్టీకి గత వైభవం తీసుకురావడానికి సిపిఐ శతాబ్ది ఉత్సవాల వేదికగా జిల్లాలో ఘనంగా ఏర్పాటు చేయడంతో పాటు ఖమ్మం లో జరిగే సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ ,కదారి సునీల్, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాటేటి శంకర్,శనిగరపు చంద్రశేఖర్, జూపాక రామచందర్, రాజారత్నం, ఆసాల రమ, కల్లేపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలగిరి సాగర్ సర్పంచ్ పగడాల పున్నమ్మ - సైదులు ఆధ్వర్యంలో

# ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మనస్సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం**తిరుమలగిరి సాగర్ : నల్లగొండ పార్లమెంట్ సభ్యులు యువ నాయకుడు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలనుస్థానిక సర్పంచ్ పూన్నమ్మ బి సైదులు ఆధ్వర్యంలో తిరుమలగిరి సాగర్ మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్లతో కలిసి ఘనంగా జరుపుకోవటం జరిగింది.నాయకుడు అంటే అధికారం చెలాయించేవాడు కాదు అణగారిన వర్గాల జాతి కోసం తన జీవితాన్ని అంకితం చేసేవాడు అని నిరూపిస్తున్న స్వయం కృషీవలుడు, నిరంతర%శీ% ప్రజలకోసం పరితపించే ప్రజా సేవకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాదీపం, గౌరవనీయులు మన నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ అన్న కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా, నిబ్బరంగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడే మీ వ్యక్తిత్వం అందరికీ గొప్ప సూర్తేనిస్తుంది.మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి మరిన్ని సేవలందించాలని, అందరికీ దిశానిర్దేశం చేస్తూ ఉండాలని ఆకాంక్షిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్యర్వంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, యువనేత కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, సర్పంచ్ లు పగడాల పునమ్మ సైదులు, బిక్కుపూల బిచ్యాలు, తులసి శౌరి, గోపాల్, సక్రి శంకర్, లక్ష్మి సైదులు,చిన్ని భీలు,శ్రీనివాస్ గౌడ్, సోని శంకర్,శ్రీనివాస్ రెడ్డి,అమాలి బాలు,సరోజ కిషన్, పికిలి సీనా,బోడక, మండల నాయకులు భగవాన్ నాయక్, లాలు నాయక్, ముని నాయక్,నాగిరెడ్డి, అనుముల అంజి,హరి నాయక్,జబ్బార్, పాండు రంగా, రమేష్ అక్రమ్,వెంకన్న, సర్దార్,రాములు,రాజు, బాబు, లక్ష్మా, తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలగిరి మండల కేంద్రంలో నిస్వార్థ ప్రజా సేవకుడు నల్గొండ

# పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్** మండలం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు యువ నాయకుడు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక సర్పంచ్ పూన్నమ్మబిసైదులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవటం జరిగింది."నాయకుడు అంటే అధికారం చెలాయించేవాడు కాదు.. అణగారిన వర్గాల జాతి కోసం తన జీవితాన్ని అంకితం చేసేవాడు" అని నిరూపిస్తున్న స్వయం కృషీవలుడు, నిరంతర%శీ% ప్రజలకోసం పరితపించే ప్రజా సేవకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాదీపం, గౌరవనీయులు మన నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు!ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా, నిబ్బరంగా ఉంటూ ప్రజల పక్షాన నిలబడే మీ వ్యక్తిత్వం అందరికీ గొప్ప సూర్తేనిస్తుంది.మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, సమాజానికి మరిన్ని సేవలందించాలని, అందరికీ దిశానిర్దేశం చేస్తూ ఉండాలని ఆకాంక్షిస్తూ..మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్యర్వంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, యువనేత కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, సర్పంచ్ లు పగడాల పునమ్మ సైదులు, బిక్కుపూల బిచ్యాలు, తులసి శౌరి, గోపాల్, సక్రి శంకర్, లక్ష్మి సైదులు,చిన్ని భీలు,శ్రీనివాస్ గౌడ్, సోని శంకర్,శ్రీనివాస్ రెడ్డి,అమాలి బాలు,సరోజ కిషన్, పికిలి సీనా,బోడక, మండల నాయకులు భగవాన్ నాయక్, లాలు నాయక్, ముని నాయక్,నాగిరెడ్డి, అనుముల అంజి,హరి నాయక్,జబ్బార్, పాండు రంగా, రమేష్ అక్రమ్,వెంకన్న, సర్దార్,రాములు,రాజు, బాబు, లక్ష్మా, తదితరులు పాల్గొన్నారు.



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక** పార్టీకి అంకితభావంతో సేవలందించిన శ్రీపతి శంకర్ గారు తెల్లవారుజామున అనారోగ్య కారణాలతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులుఎమ్మెస్ రాజ్ ఠాకూర్ తీవ్ర దిగ్రారేతికి గురయ్యారు.ఈ విషాద వార్త అందిన వెంటనే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారిని వెంటనే కుక్కల గూడూరు గ్రామానికి పంపించారు.శ్రీమతి మనాలి ఠాకూర్ గారు శ్రీపతి శంకర్ పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను హృదయపూర్వకంగా పరామర్శించి, ఈ తీరని లోటును భర్తీ చేయలేమని, కానీ కాంగ్రెస్ పార్టీ కుటుంబం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుందని ధైర్యం చెప్పారు.ఆమె భావోద్వేగంగా మాట్లాడుతూ, శ్రీపతి శంకర్ కేవలం నాయకుడు మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అంకితమైన యోధుడని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, పార్టీ ఒక నిజమైన పోరాట వీరుణి? కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీపతి శంకర్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీపతి శంకర్ చివరి నివాళులు అర్పించారు. ఈ ఘటన పార్టీ శ్రేణుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్



**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా** :ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల నిర్మాణం చేపట్టి వైద్య సేవలను అందుబాటులో ఉంచుతుందని తెలిపారు. ఈ క్రమంలో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి సందర్శించారు. వివిధ భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరి చూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరగా జారీ చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం...జిల్లా ఎస్పీ నితిక పంత్



**మన సాక్షి గొంతుక న్యూస్ ఆసిఫాబాద్ జిల్లా** :పోలీస్ కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తామని జిల్లా ఎస్పీ నికిత పంత్ అన్నారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఎ.ఆర్.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ చంద్రమండల్ కాగజ్ నగర్ మండలం ఈస్ గాం, నజురుల్ నగర్ గ్రామానికి చెందిన ఆయనగత సంవత్సరం సెప్టెంబర్ నెలలో గుండెపోటుతో మరణించగా ఆయన సతీమణి కి కార్పస్ ఫండ్, వీడో ఫండ్ రూపాయలు 99,800 విలువచేసే చెక్కును శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వారి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను ఎస్పీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ వామన మూర్తి, డి.పి.ఓ బి.సూపరిండెంట్ రవి , జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, పాల్గొన్నారు.